www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 19 జనవరి 2025
5
తిరుపతి



వాహన చోదకులకు కంటి పరీక్షలు



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళం రవాణా శాఖ కార్యాలయంలో వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో 200 మంది వాహన చోదకులకు కంటి పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత ఎంత అవసరమో కంటిచూపు, సరిదృష్టి కూడా అంతే అవసరమన్నారు. ముఖ్యంగా రవాణా వాహనంలో నడిపే డ్రైవర్లందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, సాంకేతికత విస్తరిస్తున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగిందని, అత్యధిక ఫోన్ల వినియోగం ద్వారా త్వరితగతిన కంటికి అద్దాలు అవసరం అవుతోందని రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్ పూజావాణి ఉపాధ్యాయ తెలిపారు. వాహనాల స్టాండ్లు వద్ద కంటి వైద్య శిబిరాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాయని వాసన్ ఐ కేర్ ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. శనివారం నిర్వహించిన పరీక్షలలో ఆరుగురు డ్రైవర్లకు శుక్లాలు ఉన్నాయని గుర్తించి, వైద్య చికిత్సకు అనుమతిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆలోక్ కుమార గుప్త, ఎంవిఐలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అతికానాజ్, స్వర్ణలత పరిపాలన అధికారులు శ్రీనివాసులు, విజయ ప్రశాంతి పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కేంద్రంగా మూడురోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ ను పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ముందు హోలీక్రాస్ జంక్షన్ నుండి కళారూపాల ప్రదర్శనతో, మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ జూనియర్ కళాశాల మైదానం వరకు శోభాయాత్ర నిర్వహించారు. మంత్రితో పాటు ఈ శోభాయాత్రలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, టూరిజం ఆర్‌డి రమణ ప్రసాద్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంత్రి చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాల్స్‌ను సందర్శించారు. సాయంత్రం వివిధ స్కూలు విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలను, డ్యాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టిస్ట్ శివారెడ్డి మిమిక్రీ ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో మంత్రి, కలెక్టర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, కొండేపాటి గంగాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, ఉయ్యాలా ప్రవీణ్, తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, ఆకుతోట రమేష్, ఆర్డీవో కిరణ్మయి పాల్గొన్నారు.



ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన



ఫ్లెమింగో పక్షుల బొమ్మల గ్యాలరీని తిలకిస్తున్న మంత్రి

డీఎస్పీ బదిలీ వెనక..తొక్కిసలాటే కారణమా..?



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుపతి ఈస్ట్ డిఎస్పి జె వెంకటనారాయణ బదిలీ వెనుక వైకుంఠ ఏకాదశి కౌంటర్ వద్ద తొక్కిసలాటే కారణమని తెలుస్తోంది. సాధారణ బదిలీ అని చెప్పుకున్నప్పటికీ కేవలం ఐదు నెలల్లోనే బదిలీ చేయడం గమనార్హం. భైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్లో ఈనెల ఎనిమిదో తేదీ రాత్రి 9 గంటలకు టికెట్ల కౌంటర్ వద్ద తొక్కిస లాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 37 మంది గాయపడ్డారు. దేశ వ్యాప్తంగా ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసి కలవరపరిచింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏడుగురు మంత్రులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సిమ్స్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వీరితోపాటు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమావేశమై ఘటనకు సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకున్నారు. భైరాగిపట్టెడ వద్ద విధులు నిర్వహిస్తున్న క్రైమ్ డిఎస్పి రమణ కుమార్ ని, గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిని సస్పెండ్ చేశారు. సమన్వయ లోపంతో వ్యవహరించిన తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీధర్, టీటీడీ తిరుపతి జేఈవో గౌతమిలపై బదిలీ వేటు వేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యాయ విచారణ జరిపి మరి కొంతమంది బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బైరాగి పట్టెడ లో బాధ్యతగా వ్యవహరించాల్సిన సంబంధిత డిఎస్పి వెంకటనారాయణ పట్టించుకోలేదని ప్రాథమిక విచారణ తేలినట్లు తెలుస్తోంది. అందుకే ఈస్ట్ డిఎస్‌పిపై బదిలీ వేటు పడిందని చర్చ సాగుతోంది. ఆయనకు ఎక్కడ పోస్టింగ్ అని కూడా ఇవ్వలేదు. రాజమండ్రిలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా పనిచేస్తున్న డిఎస్పి శ్యాంసుందర్‌ని బదిలీ అయిన రమణకుమార్ స్థానంలో తిరుపతి క్రైమ్ డిఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.. పూర్తిగా న్యాయ విచారణ జరిపితే మరి ఎంత మందిపై వేటు పడుతుందో వేచి చూడాల్సిందే..



భద్రత ఏర్పాట్లపై చర్చిస్తున్న ఇన్‌ఛార్జి ఎస్‌పి మణికంఠ చందోలు

నేడు తిరుపతి ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీని ప్రారంభించనున్న అమిత్‌షా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ:

తిరుపతిలోని ప్రాంతీయ ఫోరెన్సి క్ సైన్స్ లాబొరేటరీని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి విఎన్ మణికంఠ చందోలు శనివారం ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి, సంబంధిత అధికారు లకు పలు సూచనలు చేశారు. సమావేశ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, కార్యాచరణ ప్రణాళికను ఎస్‌పి సమీక్షిం చారు. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహిం చేందుకు అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండాలని ఎస్‌పి ఆదేశించారు. ఫోరెన్సిక్ లాబొరేటరీ ప్రారంభం సందర్భంగా జిల్లా భద్రతా రంగానికి, న్యాయ వ్యవస్థకు మద్దతుగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అతిథుల రాకపోకల ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్ల నిర్వహణ, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచడం వంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా క్రిమినల్ విచారణలకు ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడంతో పాటు న్యాయసంబంధిత వ్యవహారాల్లో వేగవంతమైన పరిష్కారాలకు దోహదం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి వెంకట్రావు, జేడీవి ఈశ్వరమ్మ, ఏఆర్‌డి ఎస్‌పి రవీంద్రారెడ్డి, ఎంటీవో ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఫోరెన్సినిక్ ల్యాబ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



ఇసుకాసుల చేతిలో స్వర్ణముఖి విలవిల

- అధికారుల నిర్లక్ష్యం
- అమలు కాని హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి -పెళ్లకూరు: ఇసుకాసురుల కంబంధ హస్తాల్లో స్వర్ణముఖి నది విలవిలలాడుతోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలు అమలు కాకపోవడం వల్ల స్వర్ణముఖి శోభ అంధకార మయమైంది.

పెళ్లకూరు మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో 11 చోట్ల స్థానికుల అవసరాల కోసం అంటూ ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. సాగునీరు, తాగునీటికి ఇబ్బంది అని ఆరు గ్రామాల వారు హైకోర్టును ఆశ్రయించి స్టే పొంది ఇసుక రవాణాను అడ్డుకున్నారు. కానీ వారికి తాత్కాలికంగా మాత్రమే ఊరట కలిగింది. మళ్లీ అధికారుల అండదండలతో రవాణా సాగుతోంది. ఇందులో భాగంగానే పెన్నేపల్లి గ్రామ వద్ద స్వర్ణముఖి ఇసుకను తరలించకూడదని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. కానీ ఈ ప్రాంతాన్ని కేంద్రంగా తీసుకొని చుట్టుపక్కల కంపెనీలకు, నిత్యం ఇసుకను తరలిస్తున్నారు. పెన్నేపల్లి గ్రామానికి కాస్త దూరంలో అటవీ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతం నుండి దొరవారిసత్రం మండలంలో పలు ప్రాంతాలకు హైవేపై ప్రయాణించకుండా ఇసుకను సునాయాసంగా అక్రమంగా రవాణా చేస్తున్నారు. అదే క్రమంలో రెండు, మూడు కిలోమీటర్లు హైవే దాటితే పల్లెలపై లింకు రోడ్ల ద్వారా శ్రీ సిటీ నుండి చెన్నైకి తరలించడం వీరికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. స్థానిక నాయకుల కనుసన్నల్లో ఇసుక మాఫియా చెలరేగిపోతోంది. పిన్నేపల్లి గ్రామంలో ఉన్న ఒక కర్మాగారానికి ఒక ట్రక్కు 2,800 ఒక స్థానిక నాయకుడు ఐదు ట్రాక్టర్లతో ఇసుకను తరలించి ఒక్కో ట్రాక్టర్‌కు1400 రూపాయలు ఇచ్చి రోజూ రూ.60 వేల పైన ఆయన ఖాతాలో జమ చేసుకుంటున్నారు. ఆయన తప్ప ఇంకెవరూ అక్కడికి తీసుకొని తరలించే అవకాశమే లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న శిరసునంబేడు ఫ్యాక్టరీకి, పరిసర ప్రాంతాలకు రూ.3,500 నుండి రేటు పెరుగుతూ పోతోంది. ఇదే విధానం కొనసాగితే వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది.

వెంటనే చర్యలు తీసుకుంటాం: తహశీల్దారు

స్వర్ణముఖి ఇసుకాసుల కబంధ హస్తాల్లో విలవిల లాడుతోందని ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని 'ప్రజాశక్తి' తహశీల్దారు ద్వారకా నాథ రెడ్డిని వివరణ కోరగా దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామమని తెలిపారు. గతంలో దీనిపై వార్తలు వచ్చి నెలలు గడుస్తున్నా ఆ ఊసే లేదు.. పోలీసులను వివరణ కోరగా అది రెవెన్యూ వారి పని అని వారు సమాచారం ఇస్తే తాము సహకరిస్తామని తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఈ విషయమై వివరణ కోరగా వింత సమాధాలు చెబుతుండడం గమనార్హం. 'నేనే ఆపాలా?' అని ప్రశ్నిస్తున్నారు. వీఆర్వోను ప్రశ్నిస్తే 'నాపై అధికారులు సహకరించడం లేదు. స్థానిక టిడిపి నాయకుల ఒత్తిడి ఎక్కువగా వుంది. నేనేమీ చేయలేను..' అని సమాధానం ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. అధికారులు మామూళ్ల మత్తులో వున్నారని , పరిస్థితి ఇలాగే కొనసాగితే వేల మందికి తాగునీరు లేక వలసలు తప్పవని జిల్లా స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకొని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఇసుక వివాదాలకు రెవెన్యూ, పోలీసు వారే బాధ్యత వహించాలంటున్నారు.

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

'స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్' దినోత్సవంలో కలెక్టర్ డాక్టరు ఎస్ వెంకటేశ్వర్, కమిషనర్ ఎన్ మౌర్య

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: మన ఇంటితో పాటు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, కార్పొరేటర్లు ఆర్‌సి మునికృష్ణ, అన్నా అనితా, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌ను నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాలను శుభ్రం చేస్తామన్నారు. ఇందులో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరికి వారు స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కమిషనర్ ఎన్ మౌర్య మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్రకాశం పార్కుల్లో చెత్త తొలగించి , మానవహారం ఏర్పాటు చేశామని తెలిపారు. శెట్టిపల్లి వద్ద పెద్ద చెత్త కుప్పలను తొలగించి మొక్కలు నాటారు. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా తమ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ ఎవరికి వారు తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నారని అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిఈలు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.





తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్ మౌర్య ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా చీపురు పట్టి అధికారులు, సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది కమిషనర్‌తో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్ పాల్గొన్నారు.



అలిపిరి టోల్ గేట్ వద్ద తనిఖీ చేస్తున్న ఇన్‌ఛార్జి ఎస్‌పి మణికంఠ చందోలు

ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి, టిటిడి ఇన్‌ఛార్జి సివి అండ్‌ఎస్‌ఓ మణికంఠ చందోల్ అలిపిరి టోల్‌గేటు వద్ద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి పనితీరుపై ఆరా తీసి తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల ప్రధాన లక్ష్యం, శాంతి భద్రతలను పర్యవేక్షించడం, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల వాహనాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టడం, భక్తుల భద్రతను మెరుగుపరచడం, తనిఖీల సందర్భంగా, విధుల్లో ఉన్న సిబ్బందిని మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద అంశాలను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా, సకాలంలో స్పందించేలా టీటీడీ, పోలీసు సిబ్బందిని సన్నద్ధంగా వుండాలని సూచించారు. సకాలంలో స్పందించడం వల్ల భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇది దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అలిపిరి సీఐ రామకిషోర్, టీటీడీ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతికి సొంతూర్లో సిఎం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: సంక్రాంతి పెద్దపండుగ. ఏ స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా ఆ పండుగ వేడుకలు ఆస్వాదించాలనే మక్కువ తగ్గదు. ఉద్యోగ రీత్యా ఎక్కడున్నా ఆ మూడు రోజులు సొంతూర్లకు వెళ్లడం పరిపాటే. జిల్లా వాసి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నా సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా సొంతూరు నారావారిపల్లిలో మకాం వేసి, సంబరాలు జరుపుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా సొంతూరుకు అనేక హామీల జల్లు కురిపించారు. అవి అమలవుతాయో లేదో అన్నదే ప్రశ్నార్థకం..?

ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా మూడు రోజుల పాటు సొంతూరు నారావారిపల్లిలో గడిపారు. సంక్రాంతి సందర్భంగా సొంతూరుకు వచ్చిన ముఖ్యమంత్రి పుట్టిన ఊరుకు హామీల జల్లు కురిపించారు. నారావారిపల్లి క్లస్టర్‌లోని మూడు సచివాలయాల పరిధిలో 2,160 కుటుంబాల్లో 5,300 మంది జనాభా ఉన్నారు. శ్రీసిటి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు సౌకర్యాలు, ఏఐ టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటు, గ్రోఅండ్ కేర్ వారితో పైలట్ ప్రాజెక్ట్ కింద అంగన్‌వాడీ పిల్లల్లో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిచేస్తామని, అర్హత ఉన్న 137 మందికి ఫిబ్రవరి నుంచి ఎన్‌టిఆర్ భరోసా, 286 మందికి ఇళ్లు మంజూరు చేసి, ఏడాదిలోపు నిర్మిస్తామన్నారు. 286 మందికి గ్యాస్ కనెక్షన్లు, సొంతూరులో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా 87 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు, 24 గంటల పాటు రక్షిత మంచినీటి సరఫరా, ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ప్యానెల్ 3 కిలోవాట్ల వరకు ఏర్పాటు చేశారు. పశువులు ఉన్న ప్రతి ఒక్కరికీ క్యాటిల్ షెడ్లు మంజూరు, స్ట్రీట్‌లైట్లు, డ్రైనేజీ ఏర్పాటు, 41 మందికి బియ్యం కార్డులు మంజూరు, హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా నారావారిపల్లిలో ఉన్న ఆస్పత్రిలో 5 వేల మందికి వైద్యం అందేలా సామర్థ్యం పెంపు, వైద్యం కోసం వచ్చేవారికి మధ్యాహ్న భోజన సౌకర్యం, రంగంపేట నుంచి భీమవరం, మంగళంపేట వరకు 8 కోట్ల రూపాయలతో నాణ్యమైన రోడ్లు ఏర్పాటు, పంచాయతీలోని వీధికి సిసి రోడ్లు, 500 మంది చదువుకునేందుకు వీలుగా ఐటి టవర్ ఏర్పాటు, వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, శ్రీసిటీ వంటి పరిశ్రమల అనుసంధానంతో ఊరిలోని వారికి ఉపాధి కల్పన, ప్రతి ఇంటి నుంచి ఎంటర్ప్రెన్యూర్ తయారయ్యేలా చర్యలు, పంచాయతీలోని చెత్తను సేకరించేందుకు 3 ఆటోలు ఏర్పాటు, కంపోస్ట్ తయారు చేసి, చెత్త అనేది లేకుండా పరిశుభ్రమైన ప్రాంతంగా తయారు చేస్తామన్నారు. కళ్యాణిడ్యామ్‌ను కూడా టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శంగా పంచాయతీని నిలుపుతామన్నారు. రైతులు ముందుకు వస్తే జడ్‌బిఎన్‌ఎఫ్‌కు జీరో బడ్జెట్ న్యాచురల్ పార్మింగ్‌కు వందశాతం చర్యలు చేపడుతామంటూ అనేక వరాల జల్లును కురిపించారు. అంతా బాగానే వుంది. సుమారు 50 సంవత్సరాల

హామీలు సరే.. అమలయ్యేనా..?

ప్రజాదృష్టి

రాజకీయ జీవితంలో ఇప్పటికైనా సొంతూరు గుర్తొచ్చి, కనీసం సొంత పంచాయతీనైనా ఆదర్శంగా నిలపాలని భావించడం సంతోషకరం. కానీ చంద్రబాబు హామీలు ఇస్తారే తప్ప అమలు చేయరనే భావన అనేక మందిలో నాటుకు పోయింది. ఆఖరికి మొన్నటికి మొన్న రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ అమలు చేస్తామని ఇచ్చిన హామీ కూడా ఏడు నెలలు దాటినా పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాంటిది సొంతూరుకు నెల, ఏడాదిలో చేస్తామన్నా పనులైనా చేస్తారా? అనేది ప్రశ్నార్థకం. 'హామీలు ఇచ్చారు సరే... అమలు ఎప్పుడు చేస్తారో ?' అంటూ ఆ చుట్టుపక్కల వాళ్లే బహిరంగంగా మాట్లాడుకోవడం గమనార్హం. ఏది ఏమైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలై, సిఎం సొంత పంచాయతీ అయినా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం...!

హైదరాబాదు టు తిరుపతి

- తెగని 'మంచు' వివాదం
- ఆధ్యాత్మిక కేంద్రంలో ముదిరిన గొడవ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: హీరో మోహన్ బాబు ఇంటి గొడవ ముదిరి పాకాన పడింది. హైదరాబాదులో మొదలైన వివాదం సొంత జిల్లా తిరుపతికి పాకింది. ఇద్దరు కొడుకులు మధ్య తలెత్తిన వివాదం గాలివానలా మారి కోర్టు కేసులతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆఖరికి విద్యా సంస్థల్లోనూ వివాదం విరుచుకు పడడం గమనార్హం. నాలుగు గోడల మధ్య సర్దుకోవాల్సిన విషయాన్ని నడిరోడ్డు మీద పడేలా వ్యవహరించడం అందరినీ విస్తుగొలుపుతోంది. పండుగ రోజుల్లోనూ మోహన్‌బాబు విద్యాసంస్థల్లో ఉద్రికత్త పరిస్థితులు దాపురించడం శోచనీయం.

మంచు మోహన్‌బాబు తెలుగువారందరికీ సుపరిచితమైన వ్యక్తి. తిరుపతి జిల్లా వాసి. ఏర్పేడు దగ్గర మునగళపాలెం పుట్టిపెరిగిన కలెక్షన్ కింగ్. వందలాది సినిమాల్లో తాను నటించి కోట్లాది మంది హృదయాలను దోచుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజాసేవలో గడిపారు. సొంత జిల్లాలో రాష్ట్రంలోనే పేరెన్నికగన్న శ్రీవిద్యానికేతన్ వంటి స్కూల్‌ను స్థాపింకి. స్కూల్ నుంచి యూనివర్శిటీ స్థాయి వరకు అనేక విద్యాసంస్థలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యావేత్త. ఆదర్శప్రాయంగా నిలిచిన విద్యాసంస్థలు నేడు వివాదాలకు కేంద్ర బిందువుగా మారడం గమనార్హం. మంచు మోహన్‌బాబు, అతని కుమారులు మంచు విష్ణు, మంచు మనోజ్ ముగ్గురు సినీ హీరోలే. కుమార్తె సైతం నిర్మాత, కథానాయికి. ఇంత మంది సెలబ్రేటీలు ఉన్న ఆ కుటుంబం గత కొంత కాలంగా వివాదాలకు నెలవుగా మారింది. కుమారులు మధ్య పొడచూపిన చిన్నపాటి వివాదం చిలికిచిలికి గాలివానలా మారి పెద్ద తగువుకు దారి తీసింది. హైదరాబాదులోని మోహన్‌బాబు ఇంటి వద్ద తనను లోనికి రానివ్వలేదని మనోజ్ మీడియా ఎదుట ఆవేదన వెళ్లగక్కాడు. ఈ విషయంపై వివరణ కోరేందుకు ప్రయత్నించిన మీడియాపై మోహన్‌బాబు అనుచరులు, సాక్షాత్తు మోహన్‌బాబే దాడి చేయడం, మోహన్‌బాబు, అతని అనుచరులపై కేసులు నమోదు కావడం, బెయిల్ కోసం ఆఖరికి సుప్రీం కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించింది. మనోజ్, మోహన్‌బాబు ఇద్దరూ ఒకరిపై ఒకరు హైదరాబాదు కేంద్రంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోర్టులు సైతం వారి తీరును మందలిస్తూ బౌన్సర్లను వాడొద్దంటూ సూచించింది. గొడవ సర్దుమణిగింది అనే సమయంలో ఫ్లెక్సీల కారణంగా మరోసారి వివాదం రాజుకోవడం గమనార్హం. సంక్రాంతి పండుగు ప్రతి ఏడాది మోహన్‌బాబు కుటుంబ సమేతంగా తన విద్యా సంస్థల్లోని ఇంటికి చేరుకుని వేడుకలు చేసుకోవడం అనవాయితీ. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు, మంచు విష్ణు తిరుపతి-రంగంపేట దారి పొడవునా భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మంచు మనోజ్ అభిమానులు సైతం అతనికి స్వాగతం తెలుపుతూ శ్రీనివాసమంగాపురం నుంచి రంగంపేట వరకు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే మనోజ్ ఫ్లెక్సీలన్నిటిని ఎవ్వరో పూర్తిగా తొలగించారు. ఇది మంచు విష్ణు కుట్ర అంటూ మనోజ్ మరోసారి తన అక్కసు వెళ్లగక్కాడు. సంక్రాంతి సందర్భంగా తన నాన్నమ్మ తాతయ్యల సమాధుల వద్ద నివాళి అర్పించేందుకు విద్యా సంస్థల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే వందలాది మంది ప్రయివేట్ సెక్యూరిటీ, బౌన్సర్ల ఆయన్ని అడ్డుకున్నారు. విద్యా సంస్థల వద్ద సుమారు 6,7 గంటల పాటు ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు పోలీసులు సర్దిచెప్పి మనోజ్‌ను అవ్వాతాతల సమాధి వద్దకు అనుమతించారు. కానీ తన బౌన్సర్లపై దాడి చేశాడని మనోజ్, తమ బౌన్సర్లను కొట్టారంటూ మోహన్‌బాబు ఇరువురు చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మోహన్‌బాబు మనోజ్, అతని భార్యపై ఫిర్యాదు చేస్తే, మనోజ్ మోహన్‌బాబు పీఏపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్న మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, వెళ్లే సమయంలో కడుపు నొప్పితో విలవిలలాడాడు. దీంతో మనోజ్, అతని భార్య ఇద్దరూ మీడియా ముందు భోరున విలపించడం గమనార్హం. ఏది ఏమైనా సెలబ్రేటీల కుటుంబ వివాదం రోడ్డుకెక్కడం శోచనీయం. ఇప్పటికైనా ఇరుపక్షాలు వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టి విద్యా సంస్థల వద్ద ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని పలువురు అభిమానులు, సినీప్రేక్షకులు కోరుతున్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



తిరుపతిలో పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా వాడవాడలా శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.. కొన్ని చోట్ల పాలాభిషేకం చేసి అభిమానం చాటుకున్నారు... వార్త (6లో)

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆరుగురికి జరిమానా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురు ద్విచక్ర వాహనదారులకు టూ టౌన్ పోలీసులు జరిమానా విధించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురు ద్విచక్రవాహనదారులు మద్యం తాగినట్లు రుజువు కావడంతో అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున మొత్తం రూ. 60 వేలు జరిమానా విధించారు. వీరు మరో మారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడితే జైలు తప్పదని సీఐ వెంకటేశులు హెచ్చరించారు.

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

ప్రజాశక్తి -కోట : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని కోటలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లపు రెడ్డి జగన్నాథం రెడ్డి, చిల్లకూరు దశరథరామి రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, మద్ది పోలయ్య, తూపిలి రాధాకృష్ణారెడ్డి, టిడిపి ఉపాధ్యక్షులు మద్ది అనిల్, ఎంపీటీసీ దారా సురేష్, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నౌషద్, నాయబ్, బాబు, వాకా విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. **రామచంద్రాపురం, చంద్రగిరి:** మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు వర్ధంతిని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ఆధ్వర్యంలో పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక కూటమి నాయకులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడిపిటిసి నంగా పద్మజా రెడ్డి, నాగరాజు నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చంద్రగిరిలో

ఆరేపల్లిపురం మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేసుల నాయుడు, ఉమాపతి నాయుడు, సి జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఐదు వందల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ చిన్నబాబు, కారల్ల దేవరాజులు నాయుడు, జయ చంద్ర నాయుడు, కే మధుసూదన్ రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, ధనంజయ రెడ్డి, రామిరెడ్డి, బాబూరు ధనుంజయలు, చేకూరి ఆనంద నాయుడు, మురళి, కోటేశ్వర్ రెడ్డి, జీవరత్నం యాదవ్, చేకూరి రవికుమార్, సుగుణమ్మ పాల్గొన్నారు.

రాయల చెరువు పేటలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదాసు మాధవయ్య, నాధముని యాదవ్, గిరి, లోకనాధం, నాగభూషణం, ప్రభాకర్, సంజీవహాల పాల్గొన్నారు.

చంద్రగిరి టిడిపి నాయకులు ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, వి రమేష్ రెడ్డి, సక్కూరి ధనంజయరెడ్డి, గుడిపల్లి సురేష్ రెడ్డి, ఏసి శేఖర్, ఏజిపల్లి బాలకృష్ణ, నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు. పేరూరులో ఎన్టీఆర్ వీరాభిమాని పసుపులేటి రాజన్న ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ నాయడు మాజీ ఉప సర్పంచ్ మధు గోపాల్, చెంగల రాయల్


గూడూరులో

ఎలూరు రుద్ర ఆచారి. చిట్టెటి పురుషోత్తం అనిల్ కుమార్ ఆదినాచలం రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, దండు రవి, ముంతాజ్ బేగం దండు లక్ష్మి పతి, నందమూరి సునీల్ పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : స్థానిక గమళ్లపాళెంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ


చిన్నగొట్టిగల్లులో

కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, బిల్లు చెంచు రామయ్య, మట్టం శ్రావణి రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బెల్లకొండ మురళి, నాయకులు కొట్టే శివకుమార్, ఆర్సీ రమణారెడ్డి, సంద్రా మోహన్ రెడ్డి, ముత్తం ప్రభాకర్, ఆరికెల రామకృష్ణారెడ్డి, గువ్వల నాగిరెడ్డి, బి కుమారస్వామి రెడ్డి, సహదేవ రెడ్డి, చిల్లిలి చంద్రశేఖర్ నాగిరెడ్డి, అనంత చంద్ర శేఖర్, మల్లికార్జున, [illegible] నాయుడు, సి [illegible] వెంకీ,


బుచ్చినాయుడు కండ్రిగలో

గూడూరు సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, చిట్టెమ్మ కందకూర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు బుచ్చినాయుడు కండ్రిగ బస్టాండ్ ఆవరణలో టిడిపి సీనియర్ నాయకులు, ఆ పార్టీ కార్యకర్తలు, గ్రామ కమిటీ నాయకులు, నందమూరి అభిమానులు ఘన నివాళులు ఆర్పించారు. ఎన్‌టిఆర్ సేవలను టిడిపి మండల అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు ప్రశంసించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంటలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చిన్నారెడ్డి, మునస్వామి నాయుడు, డిపి పుష్పనాథన్, మాజీ మండల ముస్లిం మైనార్టీ నాయకులు, జేకే మునీర్, కస్తూరి రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజలకు, అన్నదానం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, గంగమ్మ గుడి కమిటీ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నాగలాపురం: నాగలాపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఎన్‌టిఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసయాదవ్, నీటి సంఘం అధ్యక్షుడు సెల్వకుమార్, మండల కార్యదర్శి పార్తిబన్, ఎస్‌ఎం సురేష్, మురళి, పరుశురాం శెట్టి, నాయకులు పాల్గొన్నారు.


తిరుపతి (మంగళం)లో

తిరుపతి (మంగళం): మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళం రవణా శాఖ కూడలి వద్ద టిడిపి శ్రేణులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిలినేని మధు ముఖ్య అతిథులుగా హాజరై పేదలకు అన్నదానం చేశారు. అంతకు ముందు రామారావు చిత్రపటానికి టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పుష్పాంజలి ఘటించారు. మంగళం పరిధిలోని నాలుగు పంచాయతీల టిడిపి అధ్యక్షులు సురేష్ నాయుడు, గోవిందరాజులు, చంద్ర, భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఈశ్వరయ్య, గోపీనాథ్, పెరుగు భాస్కర్ రెడ్డి, చలపతి, మాతయ్య, రామకృష్ణ, రవిచంద్ర, నాగరాజు, అల్లాభాష్, ధనమ్మ, సుబ్బమ్మ, అనసూయ పాల్గొన్నారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరులో ఎన్‌టిఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళులర్పించారు. పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నాయకులు రవి రెడ్డి, పద్దు రాజు, వాసు రెడ్డి, భక్తా రెడ్డి, దొరవేలు, చిన్నా, జయచంద్ర నాయుడు, వినాయగం, రవి, రజని, త్యాగరాజు పాల్గొన్నారు.

తిరుపతి టౌన్: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి క్షీర వర్ష పాలాభిషేకం నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్లు ఆర్ సి మునికృష్ణ, అన్నా అనిత యాదవ్, టిడిపి నాయకులు దంపూరి భాస్కర్, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవి నాయుడు, ఊక విజయ కుమార్, మబ్బు దేవనారాయణ రెడ్డి, జై వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: ఎన్టీఆర్ వర్ధంతిని శివారాం స్థానిక ఎన్టీఆర్ భవన్లో నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు పాల్గొన్నారు.

క్యాంపస్: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వీసి ఆచార్య వి ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని ఎన్టీఆర్ విగ్రహానికి


శ్రీకాళహస్తిలో

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగం అధ్యక్షులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఎస్వీ యూనివర్సిటీలో తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ మాదాల భూపతి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాల ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

ఏర్పేడు: ఏర్పేడు మండల కేంద్రంలో ఆ పార్టీ మండల నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురవారెడ్డి, సైనారు పొన్నారావు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయుడుపేట టిడిపి కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సీనియర్ నాయకులు కరీంభాయ్, చెంచయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ ఇట్టిగుంట రత్నయ్య, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మైనారిటీ సెల్ నాయకుడు షబ్బీర్, బీసీ సెల్ నాయకులు వెంకటయ్య,మండల పార్టీ సెక్రటరీ మనోహర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్,ప్రసాద్ నాయుడు, కిషోర్ నాయుడు, గోపాల్ రెడ్డి, శేఖర్, పురుషోత్తం, మనీ, బాబు నాయుడు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): ఎన్‌టిఆర్ చిత్ర పటానికి రేణిగుంట మార్గంలో ఉన్న టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయ ఆవరణలో పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి టిడిపి అసెంబ్లీ బాధ్యులు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వి విజయ్ కుమార్, టిడిపి తిరుపతి పార్లమెంటు బీసీ శాలివాహన విభాగం అధ్యక్షులు ఆముదాల తులసిదాస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పుత్తూరు పట్టణంలోని స్థానిక కార్వేటి నగర్ రోడ్డు కెనరా బ్యాంక్ ఎదురుగా చిత్తూరు పార్లమెంటరీ టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రావిళ్ల


పుత్తూరులో

మాధవ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటాలను ఎగ్జిబిషన్, ఉచిత వైద్య మెగా కంటి వైద్య శిబిరం. మెడికల్ క్యాంపు కల్పన హాస్పిటల్, రుయా హాస్పిటల్ రక్త నిధి బృందం సహకారంతో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు. చేతుల మీదుగా రావిళ్ల మాధవ నాయుడు సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య, కుప్పయ్య, మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు ఏలుమలై అమ్ములు, మాజీ కౌన్సిలర్ నారాయణ బాబు, మోహన్ రాజు, హమీద్ భాష, రవి శేఖర్ రాజు, బాబు నాయుడు, వేలు, వేపగుంట మాజీ ఎంపీటీసీ. టిడిపి నాయకులు, పాల్గొన్నారు.


పెళ్లకూరులో

పెళ్లకూరు: మండల టిడిపి ప్రసిడెంట్ సంచి కృష్ణయ్య ఆధ్వర్యం లో ఎన్‌టిఆర్ కు నివాళులర్పించారు.

చేపల చెరువు వేలంపాట వాయిదా

కానరాని డిపాజిట్ దారులు

ప్రజాశక్తి -పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామం సచివాలయంలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం శనివారం నిర్వహించాల్సిన చేపల చెరువు వేలంపాట డిపాజిట్ దారులు లేకపోవడంతో అర్థాంతరంగా వాయిదా పడింది. వేలం పాట దారులు 41 వేల రూపాయలు డిపాజిట్ గా పంచాయతీ కార్యదర్శి వద్ద చెల్లించి అనుమతి పొందాల్సి వుంది. పాట అనంతరం పాడిన నగదు నుండి సగం వెంటనే చెల్లించి మిగిలిన సగం ఏడు రోజులలో చెల్లించాల్సి వుంది. లేకుంటే వేలం పాటలో వున్న వారు ఆ పాట పాడిన మొత్తం నగదు చెల్లించకుంటే వారికి చేపల చెరువులోని వేలం పాట అప్పగింతకు పంచాయతీ కార్యదర్శికి అధికారం వుంది. గత కొంతకాలంగా ఈ విషయమై పలు వివాదాలు ఉన్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని ఎవరూ పాడేందుకు ముందుకు రాలేదని స్థానికులు తెలిపారు. ఈఓపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా 11 గంటల వరకు ఎవరూ రాకపోవడంతో మైకు ద్వారా ప్రతి అర్ధగంటకోసారి ప్రకటన చేశారు. 12 గంటలు అయినా డిపాజిట్ కట్టి వేలం పాట పాడేందుకు గ్రామంలో ఏ ఒక్కరూ రాక పోవడంతో వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. తిరిగి వేలం పాటను ఎప్పుడు నిర్వహించేది తెలుపుతామని పంచాయతీ కార్యదర్శి సూర్య కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, రక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి

గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గోపీనాథ్


బిఎన్ కండ్రిగ గృహనిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు గోపీనాథ్

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో అర్హులైన వారు పక్కా గృహాల కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ గోపీనాథ్ పేర్కొన్నారు. శనివారం హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ఇంటి స్థలం, పొజిషన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ వంటి ధ్రువ పత్రాలను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వద్ద సమర్పించి నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. అయితే ఇదివరకే పక్కా గృహాలు మంజూరు అయి ఉంటే వారు అనర్హులన్నారు. ఈ నెలాఖరులోపు పక్కా గృహాలు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

యానాదుల భూముల ఆక్రమణపై నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తమ భూమి ఆక్రమణ నుంచి రక్షించాలని యానాదులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ రూరల్ మండలంలోని గోపాలకృష్ణాపురం యానాదులు గత యాభైరెండు సంవత్సరాలుగా తొర్రూరు లెక్కదాకల సర్వే నెం: 348, 355లో ఐదుగురు సాగు చేసుకుని మామిడి చెట్లు పెంచుకుని జీవిస్తున్నారన్నారు. వీరికి పట్టాదారు పాసు పుస్తకాలు వున్నాయని నేషనూరుకి చెందిన మనోహర్ రెడ్డి భూములు తమవని, రికార్డులు తనపై వున్నాయని యానాదులను బెదిరించి, అసభ్యకరంగా తిట్టారని మండల తహశీల్దారు కార్యాలయం ఎదుట గోపాల కృష్ణాపురం యానాదులు కలిసి నిరసన తెలిపారు. అనంతరం మండల తహశీల్దారు వెంకటేశ్వర్లుకు దళిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య వినతి పత్రం అందించారు. ఈ భూమిపై యానాదులు ప్రవేశిస్తే చంపేస్తామని బెదిరించారన్నారు. దీనిపై గోపాలకృష్ణాపురం యానాదులు తమ భూములను కాపాడాలని, దౌర్జన్యం చేసిన మనోహర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పుత్తూరు తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారని తెలిపారు. తహశీల్దారు మాట్లాడుతూ యానాదుల భూములు కాపడుతామని, యానాదులపై దౌర్జన్యానికి పాల్పడ్డ మనోహర్ రెడ్డిపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామచంద్రయ్య, యం కుమారు, రామయ్య, నాగమ్మ, సురేష్, జి బాబు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకే స్వచ్ఛ దివస్: ఈశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రజారోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ లక్ష్యమని తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మంగళం పరిధిలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, టీఎన్టీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిలినేని మధు, గోవిందరాజులు, మాతయ్యా, సోమశేఖర్ రెడ్డి, కిషోర్, అల్లాభాష టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'డయల్ యువర్ కమిషనర్'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఈనెల 20వ తేదీ నుంచి డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. శనివారం కమిషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు డైలీ వర్క్ కమిషనర్ కార్యక్రమం సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు సమస్యలపై ఫిర్యాదు చేసేవారు 222 7208 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలన్నారు. 10:30 నుంచి 1.00 వరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అక్రమ కట్టడాలను క్రమబద్ధీ కరించుకోవడానికి బిపిఎస్ పథకం అమల్లో వచ్చిందన్నారు. తుడా పరిధిలో లేఔట్లను క్రమబద్ధీకరణ చేసుకోడానికి ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని అమల్లో ఉందని దీన్ని సద్విని చేసుకోవాలన్నారు. 2019 నుంచి నిర్మాణం చేసిన భవనాలను బిపిఎస్ పథకంలో 170 అర్జీలు వచ్చాయని కమిషనర్ తెలిపారు. టిడిఆర్ బాండ్లు అర్హులైన వారిని గుర్తించి ఇస్తామన్నారు.మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణం చేపట్టే సమయంలో ఇంటి నెంబర్ ఉన్న ప్రతి స్థల యాజమానికి టి డిఆర్ బాండ్ ఇవ్వడమే కాకుండా ఖాళీ స్థలాలు ఉన్నవారికి సర్వేనెంబర్ ఆధారంగా టి డిఆర్ బాండ్ ఇస్తామన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు వచ్చే నెల నుంచి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం సందర్భంగా తిరుపతికి ప్రత్యేక టీం రానున్నారని మంచి ర్యాంకు సాధించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గొల్లవాని గుంట ఇండోర్ స్టేడియాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతుందన్నారు. నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింట చెత్త సేకరణ ఏప్రిల్ నాటికి వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌ను విస్మరించారు: సిపిఎం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిస్తే పుత్తూరు మున్సిపాలిటీలో కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని అలాంటి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని పుత్తూరు డివిజన్ సిపిఎం కార్యదర్శి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో నంది మంగళం 13వ వార్డులో పండగ పూట కూడా మురికి కాలవలు శుభ్రం చేయకుండా, కాలువ పక్కనే పిచ్చి మొక్కలు ఉండడంవల్ల రాత్రిపూట పాములు ఎక్కువగా వుంటున్నాయన్నారు. గతంలో కూడా లక్ష్మి నగర్ కాలనీలో పాము కాటుకు ఒక మహిళ మృతి చెందారని , అన్ని వార్డుల్లో నడిబొడ్డులోని చెత్త కుప్పలు తీయకుండా శుభ్రం


పుత్తూరు 13వ వార్డులో అపరిశుభ్రంగా వున్న దృశ్యం

చేయకుండా విష జ్వరాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుత్తూరు కమిషనర్ పేపరు ప్రకటనలకు తప్ప వార్డుల్లో శుభ్రం చేయడం లేదని ఆవేదన చేశారు. ఇప్పటికైనా పుత్తూరు కమిషనర్ స్పందించి అన్ని వార్డులు పరచాలని ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఘనంగా స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బియన్ కండ్రిగ ఎంపిడీవో త్రివిక్రమరావు, బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఏపీవో భానుప్రియ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వింధ్య, ఏపిఎం మునయ్య , ఈవోపీఆర్‌డి రాజశేఖర్, సర్పంచ్ వెంకటమ్మ, వార్డుమెంబర్లు, సచివాలయం అధికారులు, గ్రామ పంచాయతీ ప్రజలు హాజరై మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని పరిసరాలను శుభ్రం చేశారు.

గూడూరు టౌన్ : స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చొరవ చూపాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్‌ను నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రపరిచి మున్సిపల్ కార్మికుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసమే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇందిర, తహశీల్దారు కే వెంకటరమణలు తెలిపారు. శనివారం ఎంపీడీవో, తహశీల్దారు కార్యాలయాల ఆవరణంలో స్వచ్ఛ దివస్ నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం భద్రత సాధించవచ్చని తహశీల్దారు కే వెంకటరమణ అన్నారు. స్వచ్ఛ దివస్ పై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, చిన్న బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ రాజు, ఏపీవో హంస వేణి, డిప్యూటీ తహశీల్దారు అన్వర్ బాషా, ఇంచార్జ్ ఈవోపీఆర్డి చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులు, వైద్య అధ్యాపకులు, అధికారులు, సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటా మని వైద్య విద్యార్థులు, అధికారులు, సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వ విద్యాలయం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎస్వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి అన్ని విభాగాల అధిపతులతో పరిశోధనలపై నిర్వహిస్తున్న చర్చ సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏ.ఎస్ కిరీటి, అనాటమీ విభాగ అధిపతి డాక్టర్ తెరిసా, డాక్టర్ జగదీష్, అన్ని విశ్వవిద్యాలయాల విభాగ అధిపతులు, ఎంఆర్‌యు, సైంటిస్ట్ డాక్టర్ మధుసూదన్, ఎంఆర్‌యు సిబ్బంది, ఎస్వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

ఏపిఎస్పీడిసియల్ టౌన్ డివిజన్ కార్యాలయంలో టౌన్ డివిజన్ విద్యుత్ ఈఈ విన్నకోటి చంద్రశేఖర్‌రావ్, రూరల్ ఈఈ వాసు రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యుత్ అధికారులు స్వయంగా చీపురు పట్టి అధికారులు, సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేశారు. అందరి వద్దా ఈఈల తో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా స్వచ్ఛ దివస్‌ను శనివారం నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఆ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞలు చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తమ సిబ్బంది చేత స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు గ్రామ పంచాయతీకి సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌ను స్థానిక మాజీ ఏఎంసి ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఏపీవో సి బిందు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం పట్టదా?

తాగునీటి విషయంలో రాజకీయం వద్దు: రాకేష్ రెడ్డి

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో రెండు మినరల్ వాటర్ ప్లాంట్స్ ఉన్నాయి. ఈ రెండు ప్లాంట్ల నుండి ప్రజలు తాగునీటిని తీసుకెళ్లి ఉపయోగించుకుంటున్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో ఒక ప్లాంట్ కు సంబంధించి టిడిపికి చెందిన వారు ఒక వాటర్ ప్లాంట్ నుంచి నీరు తీసుకోవడానికి వీలు లేదంటూ దండోరా వేశారని దీని వెనుక కామరెడ్డి సత్యనారాయణరెడ్డి ఉన్నారంటూ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం టిడిపి నాయకుడు రాకేష్ రెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాతృత్వంతో అమృత ధార పథకం ద్వారా చిల్లకూరు గ్రామ పంచాయతీలో ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల నుండి ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందిస్తున్నామని దానికి అయ్యే ఖర్చు ప్రతి రూపాయి వేమిరెడ్డి భరిస్తున్నారని, అలాంటి వారిపై పలు విమర్శలు చేస్తూ ఒక్క కేను 20 రూపాయలకు అమ్ముకుంటున్నారంటూ అవాస్త ప్రచారం చేయడం సిగ్గుచేటని అలాంటి సంప్రదాయం తమకు లేదని ఆయన విమర్శించారు. ఇదే చిలుకూరు గ్రామంలో ఆయన ఇంటి పక్కన ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నుండి ఒక్కొక్కరికి ఒక్కకేను మాత్రమే ఇస్తామంటూ బోర్డు పెట్టి ,అక్కడకు ఆయనకి గిట్టని వ్యక్తులను రాకూడదని దండోరా వేయించిన హీన సంస్కృతి తమకు లేదని ఇకనైనా ఇలాంటి హేయమైన పనులు మానుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించాడు.

బలరామి రెడ్డికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడ గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు తంబిరెడ్డి.బలరామిరెడ్డి కి పలువురు నేతలు నివాళులు అర్పించారు. తంబిరెడ్డి బలరామి రెడ్డి శుక్రవారం రాత్రి 11 గంటలకు కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తంబిరెడ్డి మధుసూదన్ రెడ్డి, టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, పలువురు నాయకులు మృతుని నివాసానికి చేరుకుని ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మహిళా విశ్వవిద్యాలయంలో కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్ : యుజిసి ముసాయిదా 2025 కోసం ఎస్పిఎంవివి లో ఇంటర్నల్ క్వాలిటీ అష్యురెన్స్ సెల్(ఐఐసిఎసి) ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా నిబంధనలు 2025 పై సమగ్ర అభిప్రాయాలను సేకరణకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం ముఖ్య కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానశాస్త్రం, సామాజిక శాస్త్రాల పాఠశాలలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు పాలుపంచుకొని, భారత దేశంలో ఉన్నత విద్య భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి నిబద్ధతను ప్రదర్శించారు. ఈ వర్క్ షాప్ ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ విధాన సంస్కరణలను ప్రభావితం చేయడంలో విద్యావేత్తల కీలకపాత్రను నొక్కి చెప్పారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

ప్రజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు మండలానికి ఎస్ ప్రసాదరావు జిల్లా అగ్రికల్చర్ తిరుపతి ఆఫీసర్ ఈ పంట రైతు ఈ కేవైసీ నమోదును శనివారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు సహాయ వ్యవసాయ సంచాలకులు జే సుబ్రహ్మణ్యం మండల వ్యవసాయ అధికారి సి సంజీవరెడ్డి ఎంపీఈఓ సవిత రైతులు పాల్గొన్నారు.

24న ఏఐవైఎఫ్ మహా సభలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈ నెల 24, 25 తేదీల్లో స్థానిక అంబేద్కర్ భవన్ వేదికగా ప్రారంభమయ్యే ఏఐవైఎఫ్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి రవి, రామకృష్ణలు శనివారం ఒక ప్రకటనలో సంయుక్తంగా పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఎన్నికల హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వ తీరును మహాసభల ద్వారా ఎండగట్టనున్నామని తెలిపారు. సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య మించల శివకుమార్, మల్లికార్జున్ శ్రీనివాసులు, సురేంద్రబాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు మైన్స్ ఏర్పాటు చేస్తే ఆర్థిక లాభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విశాఖ ఉక్కు కర్మాకారాన్ని నష్టాల బాట నుండి లాభాల బాటకు రప్పించాలంటే గనులు కేటాయింపు జరపాలని, ఈ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని పాకాల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ జీవరత్నం రెడ్డి కోరారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.